
అర్ధరాత్రి మూ పు గంటలకి సైకియాట్రిస్టు రామారావుకి ఫోన్ చేసి రేణుక అడిగిన ప్రశ్న...
''మనసులోని జ్ఞా కాలని పూర్తిగా తుడిచేయడానికి ఏదైనా మార్గం వుందా డ్యాక్టర్?''
''వుంది...కానీ... నేను మీకు దాని గురించి చెప్పడం కుదరదు.'' అన్నాడు అవతల నుంచి ఆయన.

# ఎక్కడుందో తీరం



''ఏం?''

''అప్పుడు మీరు నన్ను కూడా మరచిపోతారు కదా! సరేగానీ, గతాన్ని తుడవ ానికి బదులు, దానిపై ఏర్తమా నాన్ని పులుముతూ వెళ్తే, కొన్నాళ్లకి మిమ్మల్ని భయపెట్టే గతం ఛాయలు అంతగా నిపించవు. ప్రాక్టీస్ చేయండి. అయినా గతం ఎక్కడుంది? మీరు మీ గతాన్ని సిద్ధపరచి వు చండి. రేపు నేను మీ ఇంటివైపు వచ్చినప్పుడు ాకు చూపించండి. అప్పుడు దాన్ని శాశ్వతం ా మాయం చేసే ఉపాయం నేను చెబుతా . ఏం?''

''......''

''మాట్లాడండి... సరే! రు ఇప్పుడు పడుకోండి. అన్నట్టు మొన్న ఒక మంచి పుస్తకం పంపించాడు ా మిత్రు డొకరు. అది చదివితే మీ సులోని బాధలన్నీ కరగిపోయి, నూ నోత్తే జంతో జీవితాన్ని కొత్తగా గ పుతారు. రేపు రాంబాబు చేత పంపిస్తా ని. ఓకే..''

ఫోన్ పెట్టేసి లేచింది రేణు . ఆమె ఊహాలు ఇప్పుడు గతంలోకి వెళ్ళడం లేదు. డ్యాక్టర్ చెప్పినట్టు చేయ గలదా తను అని ఆలోచిస్తోంది. గతాన్ని రెడీ చేసి వుంచడం కుదిరేపని కాదు. మాటల్లోని అర్థం స్పష్టమే. గతం అంతా ఒక జ్ఞాపకం మాత్రమే. వీడియోలోనో, ఫొటోలోనో, టేపులోనో ఆ గతానికి సాక్ష్య వుంటుంది.

అయితే గతం మనిషికి అ సరమా కాదా?

నువ్వనుకున్నది నేను నెర ర కుండా చేస్తాననే... పరిచయం లేని శత్రువు విధి.

## కోలపల్లి ఈశ్వర్

విధి క్రూరమైనది. విధి ఎప్పుడూ వక్రిస్తుంది.

భర్తకి జబ్బు చేసింది. వైవ ాక జీవితానికి తెరపడింది. జీవిత నాటకం మధ్యలోనే ప్రధాన పాత్ర తె మరుగైపోయింది.

విధిపై పగ తీర్చుకోవడం సాధ్యం. మౌనంగా భరించా లి. దుఃఖాన్ని దిగ మింగాలి. రేణుక అలాగే చే ంది.

భర్తపోయాక ఒక రెఫ్రిజిరే షన్ ఇండస్ట్రీస్‌లో... తెలిసిన వాళ్ల ద్వారా టైపిస్ట్ ఉద్యోగం సంపాదించుకుం భర్త పనిచేసిన ఫర్మ్‌లో పని చేయడం నచ్చక ఈ చోటికి వచ్చింది. భర్త జ్ఞాప ాల నుండి దూరంగా పరుగెత్తుతున్నకొద్దీ,

ఆమెలో అపరాధ భావన పెరుగుతూ వస్తోంది. తాను చేయరాని తప్పు చేస్తున్నానేమోననే ఆలోచన ఆమెను పదే పదే క్రుంగదీస్తోంది.

పిల్లలు వుంటే రేణుక జీవితం మరోలా వుండివుండేది. అయితే పిల్లలు కలగకపోవటానికి కారణం తన లోపమా? భర్త లోపమా? అనేది వారిద్దరూ ఏరోజూ ఆలోచించలేదు.

రేణుక విడో అయినా, ఆమె దిక్కూ మొక్కూ లేని ఆడదేం కాదు. తల్లీ, తండ్రీ, అన్నయ్యా, ఇద్దరక్కయ్యలూ... అందరూ ఇదే వూళ్లో వున్నారు. తరచూ ఆమె ఇంట్లో ఎవరో ఒకరు కనిపి స్తూనే వుంటారు. ఇల్లు ఎప్పుడూ సంద డిగానే వుంటుంది.

నిజానికి రేణుకను చూస్తే విడో అని చెప్పినా నమ్మలేరు. ఆమె వయస్సు ఏమీ మించిపోలేదు. శరీర సౌష్టవంలో పెద్దగా

**అడల్ట్స్ ఓన్లీ కథ! A**

# తండ్రికి తగ్గ తనయ



అంతర్జాతీయ బాక్సింగ్ హీరో మహమద్ అలీ తన కుమార్తె లైలా అలీ సాధించిన విజయంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. న్యూయార్క్‌లోని వెరోనాలో జరిగిన బాక్సింగ్ పోటీలలో లైలా అలీ తన చిరకాల ప్రత్యర్థి జో ఫ్రెయిజర్ కుమార్తె జాకీ ఫ్రెయిజర్‌ని మట్టికరిపించి టైటిల్‌ని చేజిక్కించుకుంది. టైటిల్ సాధించడానికి ముందు లైలా అలీ ప్రాక్టీస్ చేస్తున్న దృశ్యమిది. తండ్రికి తగ్గ తనయ లైలా అని ఆమెను అందరూ అభినందిస్తున్నారు.

– రాజు

తేడా ఏమీ రాలేదు. అందగత్తె అనిపించకపోయినా, అనాకారి మాత్రం కాదు. సాధారణ ఎత్తు, రంగుతో వుంటుంది.

రేణుకలో ఆకర్షించేది ఆమె ప్రశాంత వదనం. విరిసీవిరియని చిరునవ్వు ఆమె పట్ల ఏదో ప్రత్యేక గౌరవాన్ని కలిగించేలా చేస్తుంది.

ఆ ప్రశాంత వదనానికీ, ఆ చిరునవ్వుకీ లొంగిపోయాడు చంద్రశేఖర్. ఆ మాటే రేణుకతో అన్నాడు మొన్న ఒక రోజు. అన్నాక ఆమె రియాక్షన్ కోసం ఆగాడు. రేణుక అతని వంక చూడనైనా చూడలేదు.

''సారీ'' అన్నాడు చంద్రశేఖర్.

''ఒక్కమాట చెప్పండి'' అంది టైప్ చేయడం ఆపి.

ఆశ్చర్యంగా చూశాడు.

''నన్ను పొగడ్డం వల్ల ఏమిటి ఉపయోగం?'' అడిగిందామె.

''భలేవారే! లాభం కోసమే చేస్తారా ఏ పనైనా?'' నవ్వడానికి ప్రయత్నించాడు.

''ఉపయోగం వున్నా లేకపోయినా మీరు ఎదుటివారిని ఆనందింపజేసే మాటలు మాట్లాడే నిస్వార్థపరులన్న మాట. సరేగానీ మీ ఆవిణ్ణీ, పిల్లల్ని తీసుకుని రాకూడదా ఓసారి మా ఇంటికి?!'' అంది రేణుక.

నీళ్లు నమిలాడు చంద్రశేఖర్.

''ఒక్క నిజం చెబుతాను. చెప్పమంటారా?'' అన్నాడు.

''ఒక్క అబద్ధం మాట్లాడతానన్నా వప్పుకోను. టైమ్ వృథా చేయడం నాక్కష్టముండదు. చెప్పేదేదో సూటిగా చెప్పండి'' అంది రేణుక టైప్ చేస్తూనే.

''మీతో మాట్లాడాలంటే భయముండీ'' అన్నాడతను.

''ఇంతేనా! నేనెప్పుడూ మీతో మాటకలపలేదే!'' అంది.

''అదికాదు. నా భార్య..తను.. మీకు పరిచయం చేయాల్సినంత గొప్ప వ్యక్తేమీ కాదు. నేను జీవితంలో చాలా కోల్పోయాను. తను బావుండదు. సంసారం విధి లేక గడుపుతున్నాను తప్ప, ఆమె మీద నాకు ప్రేమ వుండి కాదు. ఇక పిల్లలంటే... పిల్లలకు దాని లక్షణాలే వచ్చాయి. అందుకే వాళ్ళని మీకు పరిచయం చేయడం అంత ముఖ్యం కాదనుకున్నాను'' చెప్పాడు చంద్రశేఖర్. ఆ చెప్పడంలో ఆత్రుత, బతిమాలుతున్న ధోరణి స్పష్టంగా కనిపించింది.

టైప్ చేయడం ముగించి, పేపర్స్ ఫైల్ చేస్తూ చంద్రశేఖర్ వైపు చూసి అంది రేణుక-

''ఎవరికి చెబుతున్నారిదంతా? కట్టుకున్న స్త్రీ బాగాలేదని, ఆమె రూపంలోని లోపాలను మరో ఆడదాని దగ్గర చెబుతారే. వినే వ్యక్తి కూడా ఆడదే, ఆమె మీ గురించి ఏమనుకుంటుందో అన్న చిన్న ఆలోచన స్ఫురించదా మీకు?''

చంద్రశేఖర్ అహం దెబ్బతిన్నట్లయింది. పేపర్ వెయిట్‌ని చేతిలోకి తీసుకుని బొంగరంలా తిప్పడం మొదలెట్టాడు టేబుల్‌పైన. తిరుగుతున్న పేపర్ వెయిట్‌ని ఆపి, తీసి టేబుల్ సొరుగులో వేసింది రేణుక.

''మీ వర్క్ పూర్తయ్యిందా?'' అడిగింది. ఆఫీసు వర్క్ పూర్తయిందా అనే భావం కన్నా, వచ్చిన పని పూర్తయిందా అనే సూటి వెటకారమో, ఎత్తిపొడుపో ఆ ప్రశ్నలో కనిపించి, ఛెళ్ళున కొరడాతో కొట్టినట్లయింది చంద్రశేఖర్‌కు. తన ఫీలింగ్ కనిపించకుండా

''వర్క్!!! వర్క్ ఎన్నటికీ పూర్తి కాదు లెండి. వర్క్ మనిషి శరీరానికి ఎంతో అవసరం'' అన్నాడు చటుక్కున. ఆమె నిశ్శబ్దం అతడిలో కసిని పెంచింది. అందుకే అక్కడితో ఆగకుండా లోలోన రగులుతున్నదంతా మాటల్లో కక్కనారంభించాడు.

''వర్క్ లేకపోతే ఎంతో నష్టం. ప్రపంచం అంతా వర్క్‌పైనే నడుస్తోంది. మనిషి పుట్టుకకీ వర్క్ కావాలి. పెంచడానికీ వర్క్ కావాలి. మనిషి రెండు చేతులకే వర్క్ అనుకుంటే తప్పు. ప్రతి అవయవానికీ వర్క్ ఉండాలని దేవుడి సంకల్పం. అందుకే అన్ని రకాల భోగాలనీ సృష్టించాడు. వర్క్ చేసీ చేసీ అలసిపోయి ఇంటికెళతానా?! రాత్రి 'వర్క్' చేయకపోతే నిద్రపట్టదు. మా ఆవిడకేం తెలుసు! వేళకి అన్నీ జరుగుతుంటే... అర్థంకాదు. దేని విలువ ఏమిటో! అదే మీరున్నారు. చూశారా, ఆ లోటు ఆ బాధ ఆ నరకం, ఆ చిత్రహింస.. మీకు బాగా తెలుసు. ప్రతి రాత్రీ పాపం!...'' 'వర్క్' అనే పదాన్ని కొన్నిసార్లు నొక్కిపలుకుతూ వంకరగా నవ్వాడు.

రేణుక గడియారం వంక చూసింది.

అయిదు గంటలు.

''మీ నాన్నగారు ఏం చేస్తున్నారు?'' సందర్భంలేని రేణుక ప్రశ్నకి అర్థం తెలియక వెంటనే

''లేరు, పోయారు'' అన్నాడు చంద్రశేఖర్.

''మీ అమ్మగారు?'' అడిగింది ఏ భావమూ లేకుండా.

''వున్నారు'' అన్నాడు విచిత్రంగా చూస్తూ.

''ఆవిడ మీ నాన్నగారి వర్క్ గురించి తలచుకుంటూ ప్రతిరాత్రీ కుమిలిపోతున్న సంగతి మీకు బాగా అర్థమైనట్టుంది'' అంటూ బ్యాగ్ తీసుకుని లేచింది రేణక.

మొహం మీద బాంబుపేలినవాడిలా గుడ్లప్పగించి చూస్తూన్న చంద్రశేఖర్‌తో

''టైమైపోయింది. ఇక ఇంటికెళ్లండి. అన్నట్టు ఎందుకైనా మంచిది. జాగ్రత్తగా వెళ్లండి. పొరపాటున ఏ ఏక్సిడెంట్‌లోనో పోయారనుకోండి. మీ ఆవిడకి మీ వర్క్ తలచుకుని కుమిలిపోవాల్సిన పరిస్థితో లేదా మరొక ఏబ్రాసిగాడితో వర్క్‌ని గురించిన పాఠాలు నేర్చుకోవాల్సిన పరిస్థితితో వస్తుంది.''

అంటూ వెనక్కి చూడకుండా చకచకా మెట్లుదిగి వచ్చేసింది రేణుక.

రోజుకో చంద్రశేఖర్.

సమాజం ఎప్పుడూ ఒంటరిని వేధిస్తుంది. బలం బలహీనలని నొక్కి-పెట్టాలని చూస్తుంది. ఇంటికో భా , ముందు తరంలోనో, వెనుకతరంలోనో ఓ విడో వుండకుండా వుండరు. లాగే ఇంటికో ఆడది... అయినా పరాయి అనగానే చవక.

మళ్ళీ పెళ్లి చేసుకుంటే తప్పేమిటి? అని అడిగాడు సైకియా ిస్టు-మొదటి సారి తానతడిని కలిసినప్పుడు. అ డు తన స్నేహితురాలి అన్నయ్య. భార్య పోయిన వాడు పెళ్ళికాని స్త్రీని మ భార్యగా కోరుకున్నట్టే... తాను కూడా పెళ్ళికాని పురుషుడినే భర్తగా కోరు ంటున్నానని అంది రేణుక.

కొన్ని ఆలోచనా విధానాలు జన్మ ః వస్తాయేమో! మగవాడికి ఒక అహంకారం. మరొకడు అనుభవించిన స్త్రీని తాను స్వీకరించడం ఎందుకు? అని. అయితే అందరూ అలా ఆలోచి రరు అన్నాడు రామారావు. కాలం మారిపోతోందనీ, సర్దుకుపోయే మనస్త త్వం రూపొందుతోందనీ చెప్పాడు. కానీ అది ఎంతవరకు నిజం?

పెళ్లి ప్రసక్తి లేకుండా 'కలిసి వు ాం' అనేవాళ్లు కొందరు. కలిసి వుండడానికి పెళ్లి అవసరం లేదా? మగాడి ఆడదానికీ మధ్య పెళ్లి బంధం అవసరమా?

రెండో పెళ్ళి చేసుకోంటానని కొ దరు... తనకెందుకో ఆ విషయం అసహ్యంగా అనిపించింది. తన స్వా ం తనది.

ఏళ్లు గడచిపోతున్నాయి. కోర్కె లు చంపుకొని జడపదార్థంలా ఉండటం అలవాటయినా, మరికొద్ది కాలం పోయాక, తెలివితక్కువతనంతో జీవన మాధుర్యాన్ని ఒలకబోసుకొన్నం దుకు చింతించవలసి వస్తుందేమో!


పిల్లలు లేని జీవితం వెలితిగానే వుంటుంది. అందుకోసమైనా మళ్లీ పెళ్లి చేసుకోక తప్పదు. ఆలోచనలకు అంతులేదు. ఆవేదన తీరే మార్గం ఏది?

మధ్యాహ్నం రాంబాబు వచ్చాడు. ''జీవితం మరోలా జీవించండి'' అనే అర్థం వచ్చే పుస్తకం టైటిల్. ఇంగ్లీష్‌లో వుందా పుస్తకం. అక్కడి వ్యక్తుల జీవన విధానం వేరు. ఇక్కడి సమస్యలు వాళ్లకేం తెలుసు అనుకుంటూనే ఆ పుస్తకం తీసుకుంది.

రాంబాబుకు ముప్పై ఏళ్లుంటాయి. రామారావుకు బంధువు. నిరుద్యోగి. డిగ్రీ చేసి ఏదో పల్లెనుండి ఈ మధ్యే వచ్చాడు. అతని జీవితం ఇంకా సెటిల్ కాలేదు. ఓసారి తను పనిచేస్తున్న కంపెనీలో ఏమైనా ఖాళీ వుందా అని అడిగాడు. లేవని చెప్పింది. మనిషి బాగానే వుంటాడు. కానీ ఏదో విచారం నిండిన మొహంతో కనిపిస్తాడు. పేదరికం బాధలేమో!

''పుస్తకం చదివారా మీరు?'' అడిగింది అతనిని కూర్చోమని కాఫీ ఇస్తూ.

అదోలా విరక్తిగా నవ్వాడు. ''ఏముంటుందండీ పుస్తకాల్లో! మనిషికి మరో మనిషి తోడవ్వాలి తప్ప..'' అన్నాడు.




రాంబాబుని చూస్తే జాలి కలిగింది రేణుకకు. ''పెళ్ళి చేసుకోలేదు కదూ?'' అడిగింది.

''విడాకులివ్వందే పెళ్ళెలా చేసుకోను?'' అన్నాడతను. తెల్లబోయి చూసింది.

''కంగారు పడకండి. నేనన్నది పేదరికం సంగతి. దానికి విడాకులివ్వాలి ముందు'' అన్నాడు.

''సెన్సాఫ్ హ్యూమర్ బాగానే వుందే! సరదాగా జీవించడానికి ఉంటుండీ-మగవాళ్లై వుండి..'' అంది నవ్వుతూ.

''సంపాదించలేని మగవాడికన్నా-సంపాదించే స్త్రీ గొప్పది'' అన్నాడు-రేణుకకేసి చూస్తూ.

తనని దృష్టిలో వుంచుకొనే ఆ మాట అన్నాడని అనుకొంది ఆమె. మౌనం వహించింది.

రాంబాబు అడిగాడు-''మీరు పెళ్లి చేసుకోవడానికేంటి ప్రాబ్లెం?''

''పెళ్ళికొడుకు'' నవ్వింది.

''అదేంటండీ... నిరుద్యోగులైన బ్రహ్మచారులు కోకొల్లలుండగా'' అన్నాడు. విస్మయంగా చూసింది రేణుక.

''అలాగని ఓ విడోని చేసుకోమంటారా వాళ్లని?'' అంది.

''పేదరికంతో చావడంకన్నా భర్త పోస్టు వస్తే నయమేకదా!'' అన్నాడు.

''ఇలాంటి ఆలోచన వుందంటే- మీరు కూడా అందుకు సిద్ధంగా వున్నారనిపిస్తోంది.'' అంది రేణుక తక్షణం.

''అంతేగా'' అన్నాడు.

''నన్ను చేసుకుంటారా?'' అడిగింది రేణుక ఆసక్తిని లోలోపల దాచుకుంటూనే.

''మీకు అభ్యంతరం లేకపోతే!'' అన్నాడు చాలా క్యాజువల్‌గా.

''నా జీతం ఎంతో మీకు తెలుసా?'' అడిగింది.

''సొంత ఇల్లుంది మీకు-రెంట్ బాధ లేదు. కంప్యూటర్ ట్రైనింగ్‌కెళ్తున్నారు. కాబట్టి ఉద్యోగానికి ఢోకా లేదు. బాదరబందీ ఏమీ లేదు. నాక్కూడా చిన్న ఉద్యోగం ఏదైనా దొరికితే సరి. ఇంకేం సమస్య!'' అన్నాడు.

''మరి నా గత జీవితం? అది మీకు ఇబ్బంది కాదా?''

''అంటే... మీరు ఫ్రెష్ కాదనీ... అలాంటి విషయమా?'' అని ఆగాడు నిస్సంకోచంగా.

అతడు మొహమాటం లేకుండా మాట్లాడ్డం రేణుకకు సంతోషం కలిగించింది. ఏమీ మాట్లాడకుండా తలదించుకుంది.

''నా ఊహ నిజమే. అయితే మీరు ఆ విషయమే ఆలోచిస్తున్నారనుకుంటాను. ఒక్కమాట చెబుతాను. మనిషి ఆరోగ్యంగా, మనసు నిర్మలంగా వుంటే చాలదా? మరొక విషయం-మా అక్కయ్య కూడా విడోయే. ఆమెను మరో పెళ్లికాని వ్యక్తే చేసుకున్నాడు. నేను చేసేది తప్పు కానప్పుడు, ఫీల్ కావల్సిన పనేముంది!'' అన్నాడు రాంబాబు.

ఫోన్ మ్రోగిన శబ్దం విని లేచింది రేణుక. ''వస్తానండీ'' అంటూ వెళ్లిపోయాడు రాంబాబు.

ఫోన్ చేసింది రామారావే.

''రాంబాబు పుస్తకం ఇచ్చాడా?'' అని ఆయన అడుగుతుంటే- రేణుకకు ఒక ఆలోచన వచ్చింది.

వెంటనే జరిగిందంతా చెప్పింది ఆయనతో. సాయంత్రం మళ్లీ ఫోన్ చేస్తానని చెప్పాడు అంతా విని.

రేణుక పరిపరి విధాల ఆలోచిస్తూ బెడ్‌పైన వాలిపోయి, నిదురలోకి జారుకుంది.

ఒక అందమైన కల.

రాంబాబుతో రిజిస్టర్డ్ మ్యారేజీ అయిపోయినట్టు, ఇద్దరూ కలిసి తాజ్‌మహల్ ఎదురుగా పచ్చికలో... ఒకరి ఒళ్లో మరొకరు వాలిపోయి అనురాగ సరాగాలలో ఓలలాడుతున్నట్టు..

ఎంతో ఆనందాన్ని కలిగించిన ఆ క్షణంలో చెదిరిపోయింది.

ఫోన్ మోగుతోంది.

వెళ్లి ఫోన్ అందుకుని ''హలో'' అంది రేణుక నిద్రమత్తులో.

''నేను రామారావునమ్మా..''

రేణుక ఎలర్ట్ అయ్యింది. అనుకోకుండా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలయ్యింది.

రాంబాబు గురించే ఆ ఫోను. ఏం చెబుతాడో-రామారావు-ఆయన గురించి!

''రేణుకగారూ... రాంబాబు అభిప్రాయం తెలుసుకోవాలనుందా?''

''ఊ...'' అంది కొంచెం సిగ్గుపడుతూ.

''అతను నిజమే చెప్పాడు''

''అంటే.. పెళ్లికి..''

''అవును. పెళ్ళి చేసుకోవడానికి రెడీగా వున్నాడు. కానీ..''

ఉద్వేగం తట్టుకోలేకపోతోంది రేణుక. ''కానీ ఏమిటి డ్యాక్టర్?''

''కానీ మిమ్మల్ని కాదు''

''మరి?!'' షాక్ తగిలినట్లుగా అడిగింది.

''మీ ఉద్యోగాన్ని, మీ ఆస్తినీ! అవును. అవి లేకపోతే రేణుకని చేసుకోవడానికి సిద్ధమేనా అని అడిగితే, అతడు చెప్పిన సమాధానం 'కాదు' అని''

రేణుకకు కాళ్లకింద నేల కుంగిపోతున్నట్లనిపించింది.

''మరి... మరిప్పుడేం చేయాలి డ్యాక్టర్? ఈ జీవితంలో వెలుగే లేదంటారా?'' రుద్ధమైన కంఠంతో అడిగింది.

''ఎందుకు లేదు?! స్వావలంబన స్త్రీ, పురుషులిద్దరికీ అవసరమే. నిన్ను నిన్నుగా చూసే మనిషి కావాలి. ఆశతో జీవించండి. ఆత్మవిశ్వాసంతో జీవించండి. ప్రతిరోజూ, ప్రతి ఉదయం కొత్త జీవితమే. మీక్కావలసిన మనిషి ఏదో ఒకరోజు మీకు తారసపడతాడు.

తప్పు చేసి బాధపడడం కన్నా ముప్పు తప్పిందని తృప్తిపడితే ఆనందం. జీవితం విలువైనది. భ్రమలూ, వలయాలూ, ఇంద్రధనుస్సులూ... వీటి నుండి మనల్ని మనం కాపాడుకోవడం కూడా అవసరమే.

ప్రతి కెరటం తీరం చేరదు అనుకోవడం కన్నా తీరం చేరే వరకూ ఆరాటం సహజమనుకుంటే తృప్తి. అదే జీవన సౌరభం''

రేణుక ఆలోచిస్తోంది. తన ఎదురుచూపు ఏదో ఒక రోజు తప్పక ఫలిస్తుందని ఆమె అంతరాత్మ ధైర్యం చెబుతోంది.

★

# సలహాలకున్న శక్తి అనంతం

వినేవాళ్ళు వుండాలే కానీ, సలహాలిచ్చే వాళ్ళు కోకొల్లలు! కానీ సరైన సమయంలో సరైన సలహా ఇవ్వడం ఒక వ్యక్తికి మేలు కలుగుతుందే తప్ప కీడు కలుగదు. ఉచిత సలహాలు, అనవసర సలహాలు, పనికిమాలిన సలహాలిచ్చేవాళ్ళే ఎక్కువగా వుంటారు. అందుకే సలహాలను అలా అలవోకగా ఇచ్చెయ్యకూడదు.

మనసుపైన గాఢముద్రలు వేసే బలవత్తరమైన వ్యక్తీకరణ సాధనమే సలహా! మనం మెలకువగా వున్నంతసేపు ఎక్కువభాగం ఒకరికి సలహాలు ఇస్తుండటమో, సలహాలను స్వీకరించడమో చేస్తుంటాము. మన మనసు సహజంగానే సలహాలకు అనుకూలంగా స్పందిస్తుంది. ఒక వ్యక్తి ఇచ్చే సలహా అది మంచి కావచ్చు, చెడు కావచ్చు. కానీ అదెంతో శక్తివంతంగా మరోవ్యక్తిని ప్రభావితం చేయటం కొన్ని సందర్భాల్లో బాగా కనిపిస్తుంది. వాక్చాతుర్యం కూడా వీనికి తోడవుతుంది. అత్యంత శ్రద్ధగా తన ఉపన్యాసాన్ని ఆలకించే శ్రోతలు గల ఒక శక్తివంతుడైన వక్తకు దీన్ని ఉదాహరణంగా చెప్పవచ్చు. ఇల్లు, ఆఫీసు, స్కూలు, కాలేజీ, సమావేశాలు-ఇలా ప్రతిచోటా సలహాలు ఇవ్వడం, స్వీకరించటం అనే పని జరిగిపోతూనే వుంటుంది. యజమాని నుండి నౌకరుకి, ఉపాధ్యాయుడి దగ్గర నుండి విద్యార్థికి, తల్లినుండి బిడ్డకు, వ్యక్తినుండి శ్రోతలకు సలహాలు అందుతూనే వుంటాయి నిరంతరంగా!

వ్యతిరేక సూచనలు లేక సలహాలు అందుకోవడం చాలా సులభం. కానీ సరైన మేలు కలిగించే సలహాలు స్వీకరించడం కొంచెం కష్టమౌతుంది. పదే పదే ఇస్తున్న సలహా మనసులోకి గాఢంగా చొచ్చుకుపోయి, ఆ సలహా ప్రభావం నుండి ఆ వ్యక్తిని మరల్చడం అసాధ్యమవుతుంది. ఒకరి సలహాను జీర్ణించుకుని, వెంటనే ఆ పని చేసెయ్యమని మనసు ఆ వ్యక్తిని పురికొల్పుతుంది. సలహాలు మనసుపై ఏవిధంగా పనిచేస్తాయో మనం దైనందిన జీవితంలో ఎన్నో సంఘటనలను చూస్తుంటాము. ఒక తల్లి ఇంటి నుంచి బయటకు వెళ్తూ, చదువుకుంటున్న తన కూతురితో ఇలా చెప్పిందనుకోండి. ''నేను బయటికి వెళ్తున్నాను. తిరిగి వచ్చే వరకు తలుపు తెరిచి బయటికి వెళ్ళవద్దు'' ఈ వ్యతిరేక సూచన ఆ అమ్మాయి మనసును తాకింది. ఆ అమ్మాయి వెంటనే పుస్తకం మూసేసి తలుపులు తెరచి బయటికి వెళ్ళింది. దీనికి బదులు ఆ తల్లి ఇలా చెప్పవచ్చు. ''నేను బయటికి వెళ్తున్నాను. ఆ కామిక్స్ పుస్తకం చదివి ఎంజాయ్ చెయ్యి. నేను తిరిగి రాగానే ఆ కథ నాక్కూడా చెప్పు'' ఇలా చెబితే, సలహాలు వ్యతిరేక దిశలో పనిచేయకుండా వుంటాయి. మరో ఉదాహరణ చూద్దాం. తన చిన్న కూతురు ట్రేలో కాఫీ తీసుకురావటం న్యూస్ పేపర్ చదువుతున్న ఒక తండ్రి చూసాడు. వెంటనే ఇలా అరిచాడు ''బేబీ! నువ్వు ఆ ట్రేని కిందికి వదిలేసి కప్పుల్ని పగలగొడతావు. జాగ్రత్తగా తీసుకురా'' ఈ వ్యతిరేక సూచనకు ఆ పాప కంగారుపడి, నిజంగానే చేతిలో వున్న ట్రేని కాస్తా జారవిడిచింది. ఆ తండ్రి ఈ విధంగా చెప్పి వుండాల్సింది. ''బేబీ! ఎంత చక్కగా ట్రేలో కప్పుల్ని తీసుకువస్తున్నావు! ఏ పనైనా నువ్వు బాగా తెలివిగా చేయగలవు'' ఇలాంటి సలహాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి.

ఒక ప్రసిద్ధ ఉపన్యాసకుడు, ఒక సమావేశంలో సలహాలశక్తి గురించి వివరిస్తున్నాడు. హఠాత్తుగా అతనిలా అన్నాడు. ''మిత్రులారా! ఒక్కక్షణంసేపు కోతిని గురించి ఆలోచించకండి'' అని ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ ప్రశ్నించాడు. ''మీరు ఆలోచిస్తున్నదేవిటి'' అని. సభాసదులందరూ ఏకగ్రీవంగా ఇలా చెప్పారు. ''మేము కోతిని గురించే ఆలోచిస్తున్నాము''

మరో ఉదాహరణ చూద్దామా? పేరు ప్రఖ్యాతులు నార్జించిన ఒక వైద్యుడు పిండి, మిరియాల పొడి, చక్కెర, ఉప్పు, మరి కొన్ని సువాసన ద్రవ్యాలు కలిపిన చూర్ణాన్ని ఒక మెషీన్‌ద్వారా టాబ్లెట్ల రూపంలోకి తెచ్చాడు. ఒక రోజున ఈ టాబ్లెట్లను డజనుమంది రోగులకు ఇచ్చాడు. హైటెంపరేచర్ వచ్చిన ఆ డజను మంది రోగులకు అతనా టాబ్లెట్లను ఇస్తూ ఇలా చెప్పాడు.

''ఇవి కొత్తవి. శక్తివంతమైనవి. అద్భుతంగా పని చేసేవి. వీటిని వేసుకొన్న ఆరు గంటల లోపల మీ జ్వరం తగ్గి మామూలు స్థాయికి వస్తారు. వీటిని గంట కొకటి చొప్పున వేసుకోండి''. ఆ సలహాను పాటించిన రోగులు, మరునాడు డ్యాక్టర్ దగ్గరికి వచ్చారు. పన్నెండు మంది రోగుల్లో పదకొండుమంది, ఆ టాబ్లెట్లను వేసుకున్న తరువాత ఖచ్చితంగా ఆరు గంటలలోపు జ్వరం తగ్గి, టెంపరేచర్ నార్మల్ కొచ్చిందని చెప్పారు. మంచి సలహాకి వున్న శక్తిఒక టాబ్లెట్‌కంటే శక్తివంతమైనది.

-సింధు